క్లుప్తంగా

మంత్రికి చిత్రపటం బహూకరణ



మంత్రికి చిత్రపటాన్ని బహూకరిస్తున్న కేఎల్ఎన్ ప్రసాద్

సూర్యాపేట: గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ కళాకారుడు గీసిన మంత్రి జగదీశ్‌రెడ్డి చిత్రపటాన్ని బుధవారం కలెక్టరేట్‌లో తెలంగాణ మున్సిపల్ కౌన్సిలర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది కేఎల్ఎన్ ప్రసాద్ మంత్రికి బహూకరించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, టీఆర్ఎస్ నాయకులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, కారింగుల అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ మార్కెట్ యార్డులో పనుల పరిశీలన

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెంలోని వ్యవసాయ సబ్‌మార్కెట్ యార్డును శుక్రవారం మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి సందర్శించనుండడంతో ఎమ్మెల్యే కిశోర్ ఆదేశాల మేరకు సబ్‌మార్కెట్ యార్డులో బుధవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. జేసీబీ, డోజర్లను ఏర్పాటు చేసి యార్డు ఆవరణలో కంపచెట్లు తొలగించారు. ఎమ్మెల్యే కిశోర్ తన సొంత ఖర్చులతో యార్డు ఎదుట ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు దివంగత రామరాజు విద్యాసాగర్‌రావు విగ్రహాన్ని మంత్రులు ప్రారంభించనున్నారని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ స్రవంతి తెలిపారు. సబ్‌మార్కెట్‌యార్డును రూ.1.55 కోట్లతో నిర్మించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి శ్రీధర్, సూపర్‌వైజర్ అల్తాఫ్‌అలీ, సిబ్బంది సక్రునాయక్, యాదగిరి, మ్యాక్స్ సొసైటీ అధ్యక్షుడు లొడంగి నాగరాజు పాల్గొన్నారు.

మంత్రికి ఆహ్వానం



మంత్రిని కలిసిన గౌడ సంఘం నాయకులు

తుంగతుర్తి: తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో అక్టోబర్ 5న నిర్వహించనున్న సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణకు రావాలని తుంగతుర్తి గౌడ సంఘం నాయకులు బుధవారం హైదరాబాద్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసి ఆహ్వానించారు. ఆయనను కలిసిన వారిలో గౌడ సంఘం నాయకులు గుండగాని రాములుగౌడ్, యాదగిరిగౌడ్, తునికి సాయిలు, వెంకటనారాయణ, శ్రీనివాస్ తదితరులున్నారు.

వేతనాలు పెంచాలని వినతి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

నాగారం: గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికుల వేతనాలను పెంచాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు బుధవారం హైదరాబాద్‌లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, పల్లా రాజేశ్వర్‌రెడ్డిలను కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాగారం మండలం వర్ధమానుకోట గ్రామానికి చెందిన తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ శ్రీనివాసచారి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కారోబార్, బిల్‌కలెక్టర్లకు ప్రభుత్వం అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శి హోదా కల్పించాలని కోరారు. గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న జీపీ కార్మికుల వేతనాలను పెంచాలని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నర్సింహులు, పిల్లి రవి, మొలుగు సురేందర్, అన్నూనూరి రాజవీరు, బోనగిరి తిరుపతి పాల్గొన్నారు.

పోరాటాల్లో ముందు వరుసలో నిలిచిన లింగయ్య

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట): దోపిడీ, అసమానతలు లేని సమాజం కోసం జరిగిన పోరాటాల్లో నాయిని లింగయ్య ముందు వరుసలో ఉండేవారని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ సీనియర్ నాయకుడు నాయిని లింగయ్య సంతాప సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పిట్టల లింగయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకుడు అలుగుబెల్లి వెంకట్‌రెడ్డి, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య, కంచర్ల నర్సమ్మ, బాదే రాము, భరత్, నాయిని మల్లయ్య, వరికొప్పుల మల్లయ్య, అల్లి వీరయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గణనాథుడి నిమజ్జనం

సూర్యాపేట రూరల్: గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని రత్నపురం గ్రామ సమీపంలో మూసీ ప్రాజెక్టులో బుధవారం గణేష్ నిమజ్జన వేడుకలు నిర్వహించారు. ఏర్పాట్లను ఎంపీడీఓ శ్రీనివాసరావు పరిశీలించారు.

చివ్వెంల(సూర్యాపేట): మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బుధవారం వినాయక నిమజ్జన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గణనాథులను ట్రాక్టర్లు, ఆటోలపై ఊరేగింపుగా తీసుకువెళ్లి చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ధరావతు కుమారి బాబు నాయక్, వైస్ ఎంపీపీ జూలకంటి జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి): తిరుమలగిరిలో బుధవారం గణేశ్ శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో విఠల్‌రెడ్డి, రాంరెడ్డి, అశోక్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో బుధవారం గణేష్ నిమజ్జనోత్సవం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మద్దెల భిక్షపతి, మద్దెల వెంకన్న, వెంకటేశ్వర్లు, అశోక్, వినయ్, నవీన్, సాగర్, సాయి తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటలో వేదాంత భజన మందిరం నుంచి నిర్వహించిన గణేశ్ శోభాయాత్రలో ట్రాక్టర్ నడుపుతున్న మంత్రి జగదీశ్ రెడ్డి

పెన్‌పహాడ్: మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలోని అశోక్ నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద లడ్డూను రూ. 55,516లకు వేలం పాటలో గ్రామానికి చెందిన మాజీ పీఏసీఎస్ చైర్మన్ మల్లెపల్లి కర్ణాకర్-శైలజ దంపతులు దక్కించుకున్నారు.

తుంగతుర్తి: గణేష్ నిమజ్జనోత్సవంలో భాగంగా బుధవారం భక్తులు గ్రామాల్లోని వీధుల వెంట విగ్రహాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం చెరువుల్లో నిమజ్జనం చేశారు.

నూతనకల్: గణేశ్ నవరాత్రోత్సవాల్లో భాగంగా పూజలు అందుకున్న గణనాథులకు బుధవారం శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం విగ్రహాలను చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.



చివ్వెంల: వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు



బొడ్రాయి బజార్‌లో భారీ గణేశ్ విగ్రహాన్ని క్రేన్ ద్వారా ట్రాక్టర్‌లోకి ఎక్కిస్తున్న భక్తులు



తుంగతుర్తిలో గణేశ్ నిమజ్జన వేడుకల్లో భక్తులు



నూతనకల్: గణేశ్ విగ్రహం ఊరేగింపులో భక్తులు



తిరుమలగిరి: కోలాటం వేస్తున్న మహిళలు





మినీ ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం చేసేందుకు గణేశ్ విగ్రహాలను తీసుకెళ్తున్న భక్తులు



గణేశ్ శోభాయాత్రలో ప్రతిభ కళాశాల విద్యార్థినులు

రూ.1,36,000 పలికిన లడ్డూ వేలం



వరగాని వెంకటేశ్వర్లుకు లడ్డూ ప్రసాదం అందజేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

భానుపురి (సూర్యాపేట): భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని వేదాంత భజన మందిరం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూకు మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సమక్షంలో బుధవారం వేలం నిర్వహించారు. ఈ వేలంలో సూర్యాపేట పట్టణానికి చెందిన వరగాని వెంకటేశ్వర్లు రూ.1,36,000కు లడ్డూను దక్కించుకున్నారు.

రామన్నగూడెంలో రూ.22,116

ఆత్మకూర్ (ఎస్): మండల పరిధిలోని రామన్నగూడెంలో ఉషోదయ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపం వద్ద బుధవారం లడ్డూ వేలం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన వల్లోజు ప్రశాంత్ కుమార్ రూ.22,116లకు లడ్డూ దక్కించుకున్నాడు.

సూర్యాపేటలో రూ.26,700..

భానుపురి (సూర్యాపేట) : సూర్యాపేట పట్టణంలోని శంకర్ విలాస్ సెంటర్ రిలయన్స్ ట్రెండ్స్ ఎదురుగా నిర్వహించిన గణేష్ ఉత్సవాల్లో లడ్డూను రూ.26,700లకు యాట సతీష్, స్వప్న దంపతులు వేలంపాటలో దక్కించుకున్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుండా వెంకన్న, గోపాలపు రాజు, బొల్లం సురేష్ పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ...

సూర్యాపేట పట్టణంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా శోభాయాత్రలో పాల్గొనే భక్తుల దాహార్తి తీర్చేందుకు ప్రిన్స్ లెవెన్ యూత్ ఆధ్వర్యంలో పూల సెంటర్ వద్ద బీరవోలు విక్రమ్‌రెడ్డి మజ్జిగ పంపిణీ చేశారు. ఆయన వెంట నాయకులు పిడమర్తి కళ్యాణ్, కమలాకర్, పిట్టల నర్సి, కోడి సైదులు, శివరాం, మధు తదితరులున్నారు.

మండపాల వద్ద అన్నదానం

అర్వపల్లి : గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి అర్వపల్లిలోని ముదిరాజ్‌కాలనీ, బొల్లంపల్లిలో గణేష మండపాల వద్ద అన్నదానం చేశారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, అన్నదాతలు సర్పంచ్ బైరబోయిన సునితారామలింగయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గోసుల విజయ్, దేవస్థానం చైర్మన్ సీహెచ్ విద్యాసాగర్, కడారి నరేష్, సంతు పాల్గొన్నారు.

రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి



వినతిపత్రం అందజేస్తున్న అఖిలపక్ష నాయకులు

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలంలో అకాల వర్షాలతో పంట తీవ్రంగా నష్ట పోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని, గొర్రెల కోసం డీడీలు చెల్లించిన గొల్ల కురుమలకు గొర్రెల యూనిట్లు పంపిణీ చేయాలని అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈసందర్భంగా డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయ సిబ్బందికి అందజేశారు. దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి పథకాలను కేవలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారికి మాత్రమే పంపిణీ చేయడం తగదని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ కార్యదర్శి బొడ్డు శంకర్, ఎంసీపీఐయూ డివిజన్ ఇన్‌చార్జి ఈదురు వీరపాపయ్య, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, అఖిలపక్ష నాయకులు శిగ వెంకన్న, వజ్జె సైదయ్య, వడకాల బయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమిస్తాం

సూర్యాపేటటౌన్: భగత్‌సింగ్ స్ఫూర్తితో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దనియాకుల శ్రీకాంత్‌వర్మ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఓ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్‌కుమార్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, తాళ్ల వినయ్, మనోహర్, వైభవ్‌తేజ్, మౌనిక, మహేశ్వరి పాల్గొన్నారు.



భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

చివ్వెంల(సూర్యాపేట): చివ్వెంల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోతు వినోద్, నాయకులు మనోహర్, పూజిత, అనిత, భార్గవి, నిఖిత పాల్గొన్నారు.

కంప్యూటర్ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



నాగారంలో ఎంపీపీ కూరం మణికి సమ్మె నోటీసు అందజేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు

నాగారం: గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు పే స్కేల్ వర్తింపజేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ బుధవారం నాగారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కూరం మణివెంకన్నకు సంఘం ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఈ పంచాయతీ ఆపరేటర్ సంఘం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు చింతల సురేష్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రజలకు సేవలందిస్తున్న ఈ- పంచాయతీ ఆపరేటర్లను ప్రభుత్వం క్రమబద్ధీకరించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న 1,619 మంది ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు పే-స్కేల్ అమలుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. మహిళా ఉద్యోగులకు వేతనాలతో కూడిన ప్రసూతి సెలవులు, ఆరోగ్య బీమా కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఈ- పంచాయతీ ఆపరేటర్ గుంటకండ్ల రాధిక తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాలు

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో బుధవారం స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులు వీధులు, మురుగు కాలువలను శుభ్రం చేశారు. జేసీబీతో కంపచెట్లను తొలగించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కుంభం ఉషారాణినాగరాజు, పంచాయతీ కార్యదర్శి నెహ్రూనాయక్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మద్దిరాల: స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం మద్దిరాల మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఎస్ఓ తేజశ్రీ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

నూతనకల్: తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 29న నిర్వహించనున్న మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బత్తుల విజయ్‌కుమార్ కోరారు. బుధవారం నూతనకల్ మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రేసు వెంకటేశ్వర్లు, బత్తుల సురేష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి



తిరుమలగిరి: కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

తిరుమలగిరి (తుంగతుర్తి): ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను బుధవారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో బీసీ సంక్షేమ సంఘం, పూలే అధ్యయన వేదిక, చేనేత కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంప్రభు, జయచందర్, లలిత, బ్రహ్మం, రామ్మూర్తి, సోమకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ, మురళీ, ప్రవీణ్, కోటయ్య, ఉపేందర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ కార్యాలయంలో..

తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ దండు శ్రీనివాస్, సిబ్బంది ఖదీర్, సోమయ్య, శ్రీనివాస్, వెంకన్న, సంపత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి: స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బాపూజీ చిత్రపటానికి ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. వారిలో సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు నర్సింహరాజు, నవీన్, ఏపీఎం మల్లేష్, సీసీ నగేష్, టీఏలు యాదమ్మ, నాగమణి, సీఓలు సుధీర్‌రెడ్డి, సంతోష, రేణుక, నవీన్, పుష్ప, మంజుల తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ రేణుక



మద్దిరాల: ఎంపీడీఓ కార్యాలయంలో..

మద్దిరాల: కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బుధవారం మద్దిరాల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సరోజ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిబ్బంది వంశీ, వెంకట్, చారి, మురళి తదితరులు పాల్గొన్నారు.

మంత్రుల పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం, అర్వపల్లిలో శుక్రవారం రాష్ట్ర మంత్రులు హరీశ్‌రావు, జగదీష్‌రెడ్డి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే తుంగతుర్తి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. శుక్రవారం మధ్యాహ్నం మంత్రులు తొలుత జాజిరెడ్డిగూడెంలో పర్యటించనున్నారు. శ్రీరామరాజు లక్ష్మీరాఘవరావు జ్ఞాపకార్థం హైదరాబాద్‌లోని మెగా ఇంజనీరింగ్ కంపెనీ వారు సుమారు రూ.1.30 కోట్లతో నిర్మించిన కల్యాణమండపాన్ని ప్రారంభించనున్నారు. గ్రామ శివారులో ఉన్న సబ్‌మార్కెట్‌యార్డు ఎదుట ఏర్పాటు చేసిన సాగునీటి రంగ నిపుణుడు విద్యాసాగర్‌రావు విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. అర్వపల్లి శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని సందర్శించనున్నారు. అనంతరం తుంగతుర్తిలో జరిగే సభకు మంత్రులు వెళ్లనున్నారు.

సభా స్థలి పరిశీలన

తుంగతుర్తి: మండల కేంద్రంలో శుక్రవారం మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి పాల్గొనే బహిరంగ సభ స్థలాన్ని బుధవారం సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం పరిశీలించారు. సభలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సభ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట సీఐ బ్రహ్మమురారి, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.



తుంగతుర్తిలో సభా స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ నాగభూషణం

సంక్షిప్త సమాచారం

➔ లక్ష్మమ్మకు నివాళి

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట): ఆత్మకూరు గ్రామానికి చెందిన బీజేవైఎం నాయకులు రాచమల్ల సంతోష్, మల్లేష్‌ల తల్లి రాచమల్ల లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతదేహానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు బుధవారం నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీజేపీ మండల అధ్యక్షుడు పందిరి రాంరెడ్డి, నాయకులు సంకినేని అరుణ్ రావు, కట్కూరి కార్తీక్ రెడ్డి, చందా కృష్ణమూర్తి, బైరెడ్డి వెంకటరెడ్డి, జలగం లక్ష్మయ్య తదితరులున్నారు.

➔ వెంకటమ్మకు నివాళి

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాలకు చెందిన గ్రామీణ వైద్యుల సంఘం నియోజకవర్గ సీనియర్ నాయకుడు డాక్టర్ బాసాని లక్ష్మయ్య తల్లి బాసాని వెంకటమ్మ బుధవారం మృతి చెందింది. జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి ఆమె చిత్రపటానికి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగదరి వెంకటమ్మ, భూపతి లక్ష్మణ్, గంగదరి శ్రీనివాస్, ప్రవీణ్, వల్లపు శేఖర్, వెంకటయ్య పాల్గొన్నారు.

➔ కలెక్టర్‌కు ఫిర్యాదు

దురాజ్‌పల్లి (సూర్యాపేట): చివ్వెంల ఏపీఓగా విధులు నిర్వహిస్తున్న నాగయ్యను అవమానించేలా వ్యవహరించిన డీఆర్‌డీఓపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి బుధవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన వెంట ఏపీఓ నాగయ్యతోపాటు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు ఉన్నారు.

➔ 29న మెగా హెల్త్‌మేళా

తుంగతుర్తి: ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్‌మేళా నిర్వహించనున్నట్లు తుంగతుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ నిర్మల్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. సూర్యాపేట ప్రభుత్వ వైద్య కళాశాల, జనరల్ హాస్పిటల్ నుంచి జనరల్ సర్జన్, చెవి ముక్కు, గొంతు, చర్మ, కంటి, మానసిక రోగాలు, స్త్రీ, పిల్లల వ్యాధుల నిపుణులు, దంత, ఆయుష్ వైద్యులు వస్తారని పేర్కొన్నారు. హెల్త్‌క్యాంపు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందని, తుంగతుర్తి పరిసర ప్రాంత ప్రజలు మెగా హెల్త్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

➔ చీరల పంపిణీ

మద్దిరాల: మండల పరిధిలోని కుక్కడం గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలోని కోలాట బృంద కళాకారులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మద్దెల కాశీం, బొమ్మెర వెంకన్న, చామకూరి లింగయ్య, శిలవేరు చిరంజీవి, జలగం యాకస్వామి, శిలివేరు మిన్నమ్మ, రామతార, భిక్షమమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

➔ కేసీఆర్ కిట్టు అందజేత

తిరుమలగిరి (తుంగతుర్తి): ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందుతుందని వైద్యాధికారిణి మల్లెల వందన అన్నారు. బుధవారం వెలిశాల గ్రామానికి చెందిన షేక్ బీబీకి కేసీఆర్ కిట్ అందజేశారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపాకుమారి, స్టాఫ్ నర్సు సుభద్ర, నర్సింహారెడ్డి, నవకాంత్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

➔ సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

తుంగతుర్తి: సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. తుంగతుర్తికి చెందిన రవి, కరుణ, అన్నారం గ్రామానికి చెందిన వీరయ్య, సంగెం గ్రామానికి చెందిన రాములమ్మ, మానాపురానికి చెందిన దేవా, గొట్టిపర్తికి చెందిన భిక్షపతి, గుడితండాకు చెందిన బుజ్జమ్మలకు ప్రభుత్వం నుంచి రూ.2,50,000 సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. వీటిని బీఆర్ఎస్ నాయకులు బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ నాయకులు కటకం వెంకటేశ్వర్లు, రమేష్, జలందర్, దొంగరి శ్రీనివాస్, సంతోష్, శ్రీను, నవీన్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.